**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla agreed to accord Loan to Mothe Kavitha, W/o. Srinivas, Aged 45 Yrs, Occ: Household, R/o. 2-76/1, Samudralingapuram, v/o Gambhiraopet M/o Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The Bangalore Tiles Roof House with open place, H.No. 1-28, Area: 361.66 Sq.yds, plinth Area: 2071.98 Sq.fts, situated at Samudralingapur V/o Gambhiraopet M/o, Rajanna Sircilla Dist.

**Bounded by:**

North: House of Mallavaram Malla Reddy
South: House of Mothe Raju, House of Mothe Chinna
East: House of Mothe Sarojana
West: House of Mothe Raju

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla agreed to accord Loan to Vadnala Sathish, S/o. Late. Kanakaiah, Aged 35 Yrs, Occ: Business, R/o. 10-3-125, By. Nagar, Sircilla, Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The part of Tin shed roof House with open place bearing H.No. 11-3-125, Area: 82.50 Sq.yds Plinth Area: 142.8 Sq.fts, situated at By Nagar, Sircilla, Rajanna Sircilla Dist.

**Bounded by:**

North: House with open place of Konda Yadagiri
South: 21'-0" Road
East: House of Pani Anjaneyulu
West: House with open place bearing H.No. 11-3-125, allotted to 1st party (vodnala sammaiah)

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla agreed to accord Loan to Anumula Anender, S/o. Narsaiah, Aged 30 Yrs, Occ: Business, R/o. 6-3, Vellampatla V/o Ellanthakunta M/o Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The RCC House No. 6-6/1 (old), 6-6/2 (New) with open place, Area: 302.50 Sq.yds (RCC plinth area 1113.88 Sq.fts, Tin shed plinth Area: 252.81 Sq.fts, situated at Vallampatla, V/o Ellanthakunta M/o Rajanna Sircilla Dist.

**Bounded by:**

North: Way & House of Anumula Anantham
South: House of Pentala Srinivas
East: Oepn place of Anumula Balaiah
West: House of Jeedikanti Mohan

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- విద్యా సంస్థల్లో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు
- గంజాయితో పాటు గుడుంబా నివారణకు కార్యాచరణ
- జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశానికి హాజరు

# గంజాయి నియంత్రణకు పకడ్బందీ చర్యలు

కలెక్టరేట్, అక్టోబర్ 18 : జిల్లాలో గంజాయి నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగంతో కలిగే నష్టాలపై చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు జిల్లాలో సంబంధిత శాఖ అధికారులను పక్కా కార్యాచరణతో కృషి చేయాలన్నారు. జిల్లాలోని 525 ప్రభుత్వ పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని, వాటిని యాక్టివ్‌గా ఉంచుతూ డ్రగ్స్‌తో కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. పిల్లలకు డ్రగ్స్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించాలని అధికారులకు తెలిపారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై వైద్య శాఖ అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో గంజాయితో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి, గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని దవాఖానలు, మెడికల్ షాపుల్లో స్టాక్ వివరాలను ప్రతి నెలా తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ భవానికి సూచించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో డ్రగ్స్ మాదకద్రవ్యాల నియంత్రణకు పక్కానిగా ఏర్పాటు చేశామన్నారు. గతేడాది మాదకద్రవ్యాలకు సంబంధించి 17 కేసులు, 160 పైగా వ్యక్తులను అరెస్టు చేసినట్లు వివరించారు. డ్రగ్స్ నివారణ కోసం సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూం నంబర్ 8712656426కు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో ఎల్ రమేశ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి, మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, డీఈవో రమేశ్ కుమార్, ఇన్‌చార్జి డీపీఓ రామారావు, డీఐవో శ్రీనివాస్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ భవాని, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

# రమణీయం.. రథోత్సవం



స్వామి వారి రథోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, భక్తులు

గంభీరావుపేట, అక్టోబర్ 18 : మండలంలోని లింగన్నపేటలో వేంకటేశ్వర స్వామి రథోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగం గా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారు ఐదు అంతస్తుల రథంపై నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. చిన్నారుల కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య పుర వీధుల గుండా స్వామి వారి రథానికి ఘన స్వాగతం పలికారు. భక్తులు పెద్దసంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## సేవలే గుర్తింపునిస్తాయి

చందుర్తి, అక్టోబర్ 18 : ఉద్యోగులు చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఎంఈవో వీ వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని జడ్పీ ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించిన కైరిక సత్యనారాయణ ఉద్యోగ విరమణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయ బృందం, వివిధ రాజకీయ పార్టీ నేతలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యోగ వృత్తిలో ఎంతో అంకితభావం తో 32 ఏండ్ల పాటు కృషి చేసిన వారి సేవలను అభినందించారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



సత్యనారాయణ దంపతులను సన్మానిస్తున్న మండల విద్యాధికారి వినయ్‌కుమార్

## ‘అలయ్ బలయ్’ విజయంతం చేయాలి



మాట్లాడుతున్న జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

ఇల్లంతకుంట, అక్టోబర్ 18 : అలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి శుక్రవారం కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మాజీ జడ్పీటీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మట్లాడారు. మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి సాయిరాం గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు అలయ్ బాలయ్, ధూంధాం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా మండల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్, కరీంనగర్ బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణ హారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, నాయకులు ఎంఢ్ర చందన్, మోహన్ రావు, రాజు గౌడ్, రాములు యాదవ్, రఘు పాల్గొన్నారు.

## బెల్టుషాపుల నిర్వహణకు వేలం వేస్తే చర్యలు

తెలంగాణ చౌక్, అక్టోబర్ 18 : నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో బెల్టుషాపు ని ర్వహణకు వేలం వేస్తే చట్టరీత్యా చర్యలు తీ సుకుంటామని డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి హె చ్చరించారు. ఈ మేరకు తంగళ్లపల్లి మండ లం రాళ్లపేటలో వేలం నిర్వహణలో పాల్గొ న్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో గ్రామాల అభివృద్ధి పేరిట బెల్టుషాపు నిర్వహణకు వేలం నిర్వహిస్తే నేరంగా పరిగణించి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్తులైన మాజీ సర్పంచ్ పరుశురాం, బీ పరుశురాం, గౌర అంజయ్య, సోమ ఎల్లయ్య వేలం నిర్వహించగా, గణాది శ్రీకాంత్ బెల్టుషాప్ నిర్వహణకు గాను ₹66,500 డిమాండ్ చేయగా, అతడి దగ్గరి నుంచి ₹33వేలు వసూలు చేసినట్లు తెలిపారు. కాగా, శ్రీకాంత్ తప్పా మిగతా ఎవ్వరూ అమ్మినా ₹50 వేలు జరిమానా విధించనున్నట్లు హుకం జారీ చేసినట్లు వివరించారు. సోమ ఎల్లయ్య పరారీలో ఉండగా, మిగతా ముగ్గిరిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి : కలెక్టర్

ముస్తాబాద్, అక్టోబర్ 18 : జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను, సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. మండలంలోని నామాపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, డీఆర్డీఏ పీడీ శేషాద్రి, డీసీవో రామకృష్ణ, డీఎం వసంత లక్ష్మి, స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు రాకుండా, సజావుగా కొనుగోలు ప్రక్రియా పూర్తి చేయాలన్నారు. రైతుల ద్వారా కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత పరిమాణాలను, తేమశాతం పరిశీలించి, వ్యవసాయ శాఖ అధికారుల ధ్రువీకరించిన ధాన్యాన్ని, టోకెన్ పద్ధతి ప్రకారం మాత్రమే కొనుగోలు చేయాలని సెంటర్ నిర్వాహకులను, అధికారులను ఆదేశించారు. అనంతరం ముస్తాబాద్ సహకార సంఘం ఆధ్వర్యంలో చీకోడు, చిప్పలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ప్రారంభించగా, మొర్రాయిపల్లె, ముస్తాబాద్‌లోని సెంటర్లను సహకార సంఘం చైర్మన అన్నం రాజేందర్ రెడ్డి ఏఎంసీ చైర్ పర్సన్ తలారీ రాణి నర్సయ్యతో కలిసి ప్రారంభించారు. ఐకేపీ ఆధ్వర్యంలో రాంరెడ్డిపల్లె క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చెర్‌పర్సన్, పాలకవర్గం సభ్యులు ప్రారంభించారు. అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, డీఆర్డీఏ పీడీ శేషాద్రి, తహసీల్దార్ సురేశ్, సహకార సంఘం చైర్మన అన్నం రాజేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రవి, ఏఎంసీ చెర్ పర్సన్ రాణి, డైరెక్టర్లు కొండల్‌రెడ్డి, ఏళ్ల బాల్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సెంటర్ నిర్వాహకులు, బార్గవ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



ముస్తాబాద్ : కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

### కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 18 : రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఏఎంసీ చైర్మన్ సాబెరా బేగం అన్నారు. శుక్రవారం పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోల కేంద్రాలను ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, ఎంపీడీవో సత్తయ్య ఉన్నారు.

### పోతుగల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ముస్తాబాద్, అక్టోబర్ 18: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసికోవాలని పోతుగల్ సహకార సంఘం అధ్యక్షుడు తన్నీరు బాపురావు రైతులకు కోరారు. మండలంలోని పోతుగల్ సహకార సంఘం ఆధ్వర్యంలో పోతుగల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చెర్‌పర్సన్ తలారీ రాణి నర్సయ్యతో కలిసి ప్రారంభించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంరెడ్డి డైరెక్టర్స్ క్యారం రాజు బొప్పా శంకర్, కదిరే సత్యంగౌడ్ మాజీ ఎంపీటీసీ బాలకిషన్, సీఈవో కృష్ణ ఏఈవో రైతులు పాల్గొన్నారు.

# గ్రూప్స్ పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి

- తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి
- పరీక్షల నిర్వహణపై కలెక్టర్లతో వీసీ ద్వారా సమీక్ష

కలెక్టరేట్, అక్టోబర్ 18 : జిల్లాలలో గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం మహేందర్ రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించే గ్రూప్ 3 పరీక్షలు, డిసెంబర్ 15,16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలన్నారు. ఈ ప్రక్రియ రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో గ్రూప్ 3 పరీక్షకు 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు 7320 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు రెవెన్యూ కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య రీజినల్ కోఆర్డినేటర్ డా వేణుగోపాల్, కలెక్టరేట్ ఈ సెక్షన్ పర్యవేక్షకులు వేణు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట ఏవోగా సలావుద్దీన్

గంభీరావుపేట, అక్టోబర్ 18 : మండల వ్యవసాయాధికారిగా సలావుద్దీన్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఇన్‌చార్జిగా పనిచేసిన వెంకటేశ్ శంకరపట్నం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రైతు వేదికలో ఏవోకు ఏఈవోలు పుష్పగుచ్ఛం అందించారు.

## కనుల పండువలా చక్రస్నానం

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 18 : లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం చక్రస్నానం కార్యక్రమం కనుల పండువలా నిర్వహించారు. ఉదయం ఆలయంలో మహా పూర్ణాహుతి, నివేదన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సిరిసిల్ల మానేరు తీరంలో శాస్త్రోక్తంగా వేద పండితులు చక్రస్నానం జరిపించారు.

## అల్మాస్‌పూర్‌లో కళాజాతా

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 18: కోరుట్లపేటలో గంజాయి, మత్తు పదార్థాలతో జరిగే అనర్థాలపై శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాజాతా నిర్వహించారు. మాదకద్రవ్యాలతో యువత భవిష్యత్ ప్రశ్నార్థకం చేసుకోవద్దని పాటల రూపంలో వివరించారు. శ్రీధర్‌రెడ్డి, రామచంద్రం, శ్రీనివాస్, పర్శరాములు, గణేశ్ ఉన్నారు.

# వాళ్లు నా మాటే వింటలేరు

- సెస్ అధికారుల తీరుపై కలెక్టర్ అసహనం
- చైర్మన్‌తో మాట్లాడాలని అదనపు కలెక్టర్‌కు సూచన

వీర్నపల్లి, అక్టోబర్ 18: విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని లాల్‌సింగ్‌తండా గ్రామస్తులు శుక్రవారం గ్రామానికి వచ్చిన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు శుక్రవారం వినతి ప్రతం అందజేశారు. సమస్యల పరిష్కారం కోసం సెస్ అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందిస్తలేరని వారు వాపోయారు. వాళ్లు నా మాట కూడా వింటలేరు.. అని సెస్ అధికారుల తీరుపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వీర్నపల్లి మండల కేంద్రంలో రోడ్డు పై అడ్డుగా ఉన్న రెండు స్తంభాలను తొలగించాలని సూచిస్తే.. అలాగే వదిలేశారని మండిపడ్డారు. వెంటనే సెస్ చైర్మన్‌తో మాట్లాడాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌కు సూచించారు. అంతకుముందు ఆయన వన్‌పల్లితోపాటు లాల్‌సింగ్‌తండాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో టార్ఫలిన్ కవర్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, డీఆర్డీవో శేషాద్రి, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, డీపీఎం నర్సయ్య, ఏఎంసీ చైర్మన్ రాములునాయక్, వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్, ఏడీఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ మారుతిరెడ్డి, కాంగ్రెస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు తిరుపతియాదవ్, తదితరులు ఉన్నారు.

# అనుమానాస్పదంగా ఒకరి మృతి

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 18 : గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన బాగన్నగారి కిషన్ (38) అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు వివరాల ప్రకారం.. కిషన్ మండల కేంద్రంలోని ఓ వైన్ షాపులోని పర్మిట్‌లో వంటమనిషిగా పని చేస్తుండేవాడని, రోజులాగే గురువారం పని పూర్తి చేసుకొని తన గ్రామానికి వెళ్లేందుకు బస్టాండ్‌కు చేరుకున్నాడు. బస్సుకోసం ఎదురు చూసే క్రమంలో ఆటో స్టాండ్ వద్ద పడిపోగా.. స్థానికులు ఆయనను సిమెంట్ బేంచీపై పడుకోబెట్టి, పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు 108లో సిరిసిల్లకు తరలించే క్రమంలో మృతి చెందాడు. మృతుడి భార్య మేఘమాల తన భర్త మృతిపై అనుమానం ఉందని ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత

చందుర్తి, అక్టోబర్ 18 : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆటో కార్మికుడు వాసం ప్రసాద్ కుటుంబ సభ్యులకు శుక్రవారం ఎన్గల్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం సభ్యులు రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. తమ పాఠశాలలో విద్యా బుద్ధులు నేర్చుకుంటున్న చిన్నారులకు చేయూతనివ్వాల్సిందిగా కోరారు.

# మెరుగైన సౌకర్యాలే లక్ష్యం : ప్రభుత్వ విప్

కోనరావుపేట, అక్టోబర్ 18: ప్రభుత్వ విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి పరిసరాలను శుభ్రంగా చేయాలని ఆదేశించారు. పదో పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సీఎం రేవంత్‌రెడ్డితో సన్మానం చేపిస్తానన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, ప్రభుత్వం అందించే సలహాలు, సూచనలు పాటిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

తెలంగాణ చౌక్, అక్టోబర్ 18 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి అజ్మీర రాందాస్ అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనసాగుతున్న జిల్లాస్థాయి క్రీడా పోటీలకు హాజరై, మాట్లాడారు. రెండో రోజు జరిగిన అండర్-14,17 బాల బాలికల కబడ్డీ పోటీలకు జిల్లా వ్యాప్తం గా 13 మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సెక్రటరీ చంద్రారెడ్డి, దేవత ప్రభాకర్, వ్యాయా మ ఉపాధ్యాయులు ఉన్నారు.

## కేంద్రాల్లో విక్రయించాలి

గంభీరావుపేట, అక్టోబర్ 18 : రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ సూచించారు. మల్లారెడ్డిపేట, సముద్ర లింగాపూర్ గ్రామాల్లో ఐకేపీ కేంద్రాలను శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుదర్శన్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు అంజిరెడ్డి, డైరెక్టర్లు ఉన్నారు.

## ఘన నివాళి

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 18 : మున్సిపల్ ఆఫీస్‌లో టీఎంసీగా విధులు నిర్వర్తించిన రాజమణి మృతిపై పాలకవర్గ సభ్యు లు, అధికారులు శుక్రవారం సం తాపం ప్రకటించారు. రాజమణి చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ నివాళులర్పించారు.

## రుద్రంగికి నిధుల మంజూరుపై సంబురాలు


రుద్రంగి, అక్టోబర్ 18 : మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామకృష్ణపూర్ వద్ద కల్వర్టు నిర్మాణానికి ₹62 లక్షలు, అంబేద్కర్ చౌరస్తా నుంచి హనుమాన్ టెంపుల్ మీదుగా ఇంద్రచౌక్ వరకు రోడ్డు నిర్మాణానికి ₹కోటి 50 లక్షలు మంజూరు కావడం సంతోషకరమన్నారు. నాయకులు తిరుపతి, సామ మోహన్, కొమురె శంకర్, తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చర్య తీసుకోవాలి

వేములవాడ, అక్టోబర్ 18 : విద్యార్థినిని చితకబాదిన పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు శుక్రవారం డీఈవో రమేశ్‌కుమార్ ఫిర్యాదు చేశారు. వేములవాడ పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థిని చితక బాదడంతో తీవ్రంగా గాయపడినందున సదర్ పాఠశాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్, జిల్లా కన్వీనర్ రాజు, ప్రశాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సీపీఎస్ విధానం రద్దు చేయాలి

వీర్నపల్లి, అక్టోబర్ 18 : సీపీఎస్ విధానం రద్దు చేసి, పాత పింఛన్ పునరుద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్ ఉన్న బిల్లులు విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల కోసం టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం పనిచేస్తుందన్నారు. జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రావు, ఉపాధ్యక్షులు అంబటి రమేశ్, తిరుపతియాదవ్ ఉన్నారు.



సభ్యత్వ నమోదు చేస్తున్న రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్

**నమస్తే తెలంగాణ CLASSIFIED**

**SURNAME CHANGE**

★I ANNAM RAJI REDDY S/o. MALLA REDDY, R/o. Nustulapur, My Surname wrongly Recorded in My Passport (No. E8994290) as ENNAM Instead of ANNAM
NTK-00000

**CHANGE OF NAME**

★Hemlaxmi N. Kura, W/o. Koora Narsaiah, H.No. 10-1-50, New Urban colony, Vemulawada Town & Mandal, Rajanna Sircilla Dist. my Name was changed as Koora Devamma W/o. Koora Narsaiah.
NTK-00000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

**కనబడుట లేదు**

MD.షాబుద్దీన్ (సొహైల్)
సిద్దిపేట
మెరూన్ కలర్ ప్యాంటు, చెక్స్ షర్టు ధరించి, చామనఛాయ కలర్, మతిస్థిమితం లేని వ్యక్తి తేది: 14-10-2024న ఉ. ఇర్కోడ్ దర్గా నుండి కనబడకుండా వెళ్లినాడు. కావున ఇట్టి వ్యక్తి ఎవరికైనా కనబడినచో దయచేసి క్రింది నెంబర్‌కు ఫోన్ చేయగలరని మనవి.
98485 50228 / 9963702290



## లక్కీడ్రా విజేతల ఎంపిక

వేములవాడ రూరల్, అక్టోబర్ 18 : వేములవాడ ఆర్టీసీ బస్టాండ్‌లో లక్కీడ్రా విజేతలను ఎంపిక చేసినట్లు వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేములవాడ ఆర్టీసీ బస్టాండ్‌లో లక్కీడ్రాలో మొదటి బహుమతి రోజా, రెండో బహుమతి వెన్నెల, మూడో బహుమతికి సుజాత ఎంపికయ్యారన్నారు. ప్రతి పదిహేను రోజులకు ఒకరసారి లక్కీడ్రా విజేతలను ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఐటూ సత్యనారయణ, కృష్ణా, పీఆర్వో శ్రీనివాస్‌యాదవ్, బస్‌పాస్ కౌంటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయం

- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి


ఇల్లంతకుంట, అక్టోబర్ 18 : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ప్రాంతంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 33 గ్రామాలకు గాను 70 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులు పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, ఎంపీడీవో శశికళ, ఎంపీవో శ్రీనివాస్ ఏఎంసీ చైర్ పర్సన్ చైతన్య, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

## అకాల వర్షానికి నేలకొరిగిన పంటలు

చందుర్తి,ఆగస్టు 18 : గురువారం సాయంత్రం మండలంలో అకాల వర్షం పడింది. దీంతో చందుర్తి, రామన్నపేట, తిమ్మాపూర్, నర్సింగాపూర్, మూడపల్లి గ్రామాల్లో చేతికొచ్చిన వరి నేలకొరిగింది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకాక పలు గ్రామాల్లో ధాన్యం తడిసి పోయింది. వర్షాలతో నష్టాల పాలవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



చందుర్తి-రామన్నపేట రహదారి పక్కన దెబ్బతిన్న వరి పంట